01ATP25F_01ATP25F.qxd 25-01-2026 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 26 జనవరి 2026 పేజీలు : 04

నూతన టిడిపి జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



నూతన టిడిపి జిల్లా కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కమ్మభవనంలో ఆదివారం అనంతపురం పార్లమెంట్ టిడిపి నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యేజెసి అస్మిత్‌రెడ్డి,గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ రాజకీయ పార్టీలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నాయకత్వంలో దాదాపు కోటి మందికిపైగా సభ్యత్వం ఉండటం దేశ రాజకీయాల్లో సంచలనం అన్నారు. నారాలోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తల పిల్లలకు విద్యాభ్యాసంకు ఆర్థిక సహాయం, ఉపాధిఅవకాశాలు కల్పించడం జరిగిందని, అంతేకాకుండా అనుకోని సంఘటనలు జరిగి మరణించిన వారికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం, సహజంగా మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.2లక్షలు ఆర్థిక సాయం అందజేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ దిగ్విజయాన్ని అందిద్దామన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా టిడిపి కమిటీ అధ్యక్షులు పూల నాగరాజుకు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి శింగనమల నియోజకవర్గం నుంచి జిల్లా టీడీపీ కమిటీలో నియమితులైన ఉపాధ్యక్షులు బండి ఆదినారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల అరుణాకు, అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్‌కు, కార్యదర్శి చవ్వా కులశేఖర్‌రెడ్డికి, వేణుగోపాల్‌కు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆమె వెంట శింగనమల నియోజకవర్గ మార్కెట్ ఆర్డుచైర్మన్ దండు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి శాలిని, జిసి బాబు, దాసరి గంగాధర్, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, చిన్న జలాలపురం సుధాకర్, ఉల్లికంటిపల్లి చలమయ్య, బండ మీదపల్లి చెంద్రాయుడు, తరిమెల రామకృష్ణ, పట్నం నగేష్, కాయల రమణయాదవ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

సూర్యనారాయణస్వామిను దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్

- పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అభివృద్ధి కమిటీ
- ప్రత్యేక పూజలు, మంత్రిను ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అంతజేత

సూర్యనారాయణస్వామిను దర్శించుకొంటున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

క్యూ లైన్లలోని భక్తులకు అభివాదం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల ప్రసిద్ధ సూర్యానారాయణస్వామి ఆలయాన్ని రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సందర్శించారు. మంత్రి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు, అభివృద్ధి కమిటీ బాధ్యులు మేళతాళాలు నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో సూర్య నారాయణ స్వామిను దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలను అందజేశారు. మంత్రి క్యూలైన్లలో స్వామివారి దర్శనార్థం వేచి ఉన్న భక్తులకు పలుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ సి.చిరంజీవి, మహేంద్రగౌడ్, సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన అరటితోట - రూ.20లక్షల ఆస్తి నష్టం

మహిళపై వ్యక్తి అత్యాచార యత్నం..! 4

రంజీ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు అద్భుత విజయం >>

రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నా ఆశ

కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతుల పథకం పునఃప్రారంభం
- దశాబ్దాల కలకు మళ్లీ జీవం
- పథకానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరాం

ఆత్మకూరు జనవరి 25 ప్రభాతవార్త

పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతుల పథకం ద్వారా పేరూర్ వద్ద నిర్మించిన అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్‌కు కృష్ణా జలాలు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నా ఆశ అని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.ఆదివారం ఆత్మకూరు పరిధిలోని పి.కొత్తపల్లి వద్ద పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతుల పథకం పునఃప్రారంభానికి ఎమ్మెల్యే పరిటాల సునీత,ధర్మవరం తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీరాం, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజ్ స్వరూప్ భూమిపూజ చేశారు.ఎమ్మెల్యే పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్‌కు మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు గజ పూలమాలలతో ఘన స్వాగతం పలికి తమ అభిమానం చాటుకున్నారు.. మెదటగా పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతుల పథకంలో భాగంగా పంప్‌హౌస్‌కు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన అప్పర్ పెన్నార్ ఎత్తిపోతుల పథకం పనులు పునఃప్రారంభం సంతోషాన్ని కల్గిస్తుందని,దశాబ్దాల కల మళ్లీ జీవం పోసుకుందన్నారు.పేరూరు వద్ద 1.81 టి.యం.సిల నీటి సామర్థ్యంతో నిర్మించిన పెన్నార్ ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలో 10 వేలు ఎకరాలు ఆయకట్టు ఉందని,ప్రాజెక్ట్‌కు నీరు అందించాలని మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చాలా ప్రయత్నాలు చేశారని,ఆ రోజున్న పరిస్థితిల్లో అది సాధ్యం కాలేదని,ఆ కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో సాధించామన్నారు. 2018లో పరిటాల రవీంద్ర వర్ధంతి రోజున 804 కోట్లుతో పథకాన్నికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసారన్నారు.జీడిపల్లి నుంచి పేరూరు వరకు 54 కిలోమీటర్లు మేర కాలువ,4 లిఫ్టులు,112 స్ట్రక్చర్లతో పాటు,సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 45 కిలో మీటర్లు మేరకు కాలువ నిర్మాణం పూర్తియిందని,మరో 14 కిలోమీటర్లు కాలువ నిర్మించాల్సి ఉందన్నారు. కాలువ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులందరికి త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని, ఆందోళన చెందవద్దని రైతులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. పరిటాల శ్రీరాం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో పనులన్ని అట్టకెక్కించారని,చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక జరిగిన పరిస్థితిని వివరించగా వెంటనే పథకం పునఃప్రారంభాన్నికి అంగీకారం తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తెదేపా మండల ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ,హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్సి రాజ్ స్వరూప్,మెగా కంపెనీ అధికారి రాంమోహన్‌రెడ్డి,తహశీల్దార్ లక్ష్మినాయక్,ఎంపిడిఓ లక్ష్మినరసింహ,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ వెంకటనారాయణ,అనీల్‌చౌదరి, పి.యాలేరు సొసైటీ అధ్యక్షుడు కృష్ణమోహన్ చౌదరి,మండల తెదేపా ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, నియోజక వాల్మీకీ సాధికార కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి,మాజీ జడ్‌పిటీసీ కుళ్లాయప్ప,హిందూపురం పార్లమెంట్ కార్యనిర్వహ కార్యదర్శి బాబా,మండల ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు పూల ఓబుళపతి,కన్వీనర్ శ్రీనివాసులు,హైస్కూల్ విద్యాకమిటీ అధ్యక్షుడు మందల బొమ్మయ్య,మండల తెదేపా నాయకులు సూరి,మండల అక్కులప్ప,రాందాసు,అద్దెప్ప,చిట్టెమ్మ,పెద్ద లక్ష్మక్క,తిక్కస్వామి, బొమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏకాంత్,మనోరంజన్,పిల్లల వేణుగోపాల్, మజ్జిగ ఆశోక్,కుర్లపల్లి ఈశ్వరయ్య,కాయగూరల ఓబుళపతి,రవీంద్రరెడ్డి, సుధాకర్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,మండల చరణ్ తదితర అధికారులు,తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పసుపు జెండా రెపరెపలాడితేనే మనందరికీ భవిష్యత్తు

అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులుగా ప్రమాణం చేస్తున్న పూలనాగరాజు

- విబేధాలను పక్కన పెడుదాం.. 2029 లక్ష్యంగా పని చేద్దాం
- టీడీపీ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా నేతల పిలుపు
- కమ్మ భవన్ వేదికగా అట్టహాసంగా నూతన కమిటీ ప్రమాణస్వీకారం
- హాజరైన మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు
- ఏ కష్టం వచ్చినా.. జిల్లా పార్టీ కార్యాలయంలో మేముంటాం : అధ్యక్షుడు పూల నాగరాజు

టిడిపి జిల్లా కమిటీ సమావేశం దృశ్యాలు

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ రెపరెపలాడుతుంటేనే మనందరికీ భవిష్యత్ ఉంటుందని.. విబేధాలను పక్కన పెట్టి 2029లో కూడా అధికారమే లక్ష్యంగా పని చేద్దామని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు, మంత్రి పయ్యావుల, జిల్లా ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. కమ్మభవన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా జెండా వందనం చేసిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అధ్యక్షుడిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి, టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తామని.. కార్యకర్తలకు నిత్యంగా ఉంటామని వారు చెప్పారు. ముందుగా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ ఒక సామాన్యుడిని ఏ స్థాయికి అయినా తీసుకెళ్లగలిగేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. అందుకు ఉదాహరణ నేనేన్నారు. ఎక్కడో 130కిలోమీటర్ల దూరంలో ఒక మారుమూల గ్రామానికి చెందిన నన్ని ప్రోత్సహించి.. ఆ స్థాయికి చేర్చిందన్నారు. మా ఇంట్లో ఎవరూ రాజకీయాల్లో లేరని.. ఒక సామాన్య కార్యకర్తగా 42ఏళ్ల క్రితం పార్టీలో చేరారనని మొదటి జడ్పీటీసీగా, ఆ తర్వాత జడ్పీ ఛైర్మన్‌గా, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్‌గా ఇప్పుడు జిల్లా అధ్యక్షుని వరకు వచ్చానంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చలువేనన్నారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చారని..వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని ముందుకు తీసుకెళ్తానన్నారు. ఆ రోజు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఈ పార్టీ అనునిత్యం ప్రజల కోసం పని చేస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల పరిస్థితిని తెలుసుకుని అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలన్నీ ఏపీకి వస్తున్నాయంటే అది నారా లోకేష్ వల్లనేనన్నారు. ముఖ్యమంత్రి సతీమణి భువనమ్మ కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పరితపిస్తున్నారన్నారు. వారి కుటుంబంలో పిల్లల చదువులు, వైద్యం, ఉద్యోగాల వంటి వాటికి సహకారం అందిస్తున్నారన్నారు. ఇలా కార్యకర్తల సంక్షేమం అనునిత్యం పరితపించే పార్టీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. మనమంతా పార్టీని కాపాడుకుంటూ.. భావితరాల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం ఉన్నా మేమున్నామని... పార్టీ కార్యాలయం సమస్యల్ని పరిష్కరించే వేదిక అవుతుందన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతుగా పని చేస్తానని పూల నాగరాజు స్పష్టం చేశారు.

జిల్లా ప్రజల రుణం తీర్చుకునేలా పని చేద్దాం.. పయ్యావుల పిలుపు..

అనంతపురం జిల్లా ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో 14అసెంబ్లీ, 2పార్లమెంట్ స్థానాల్లో గెలిపించారని.. వారి రుణం తీర్చుకునే విధంగా పని చేయాల్సిన బాధ్యత మన పై ఉందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా పార్టీని ఆ రోజు తొలి అధ్యక్షుడు ఆదినారాయణ దగ్గర నుంచి పూల నాగరాజు వరకు అందర్నీ చూస్తున్నానని.. ఇప్పటి వరకు నాయకులు మారి ఉండొచ్చు కానీ కార్యకర్తలు మాత్రం మారలేదన్నారు. ప్రతి పల్లెలో జెండా కర్ర పట్టుకుని కార్యకర్త నిలబడితేనే మనం ఈ స్థాయికి వచ్చామన్నారు. అధికారంలోకి వచ్చాక కార్యకర్తలు గుర్తుకు రావడం లేదన్నారు. చాలా మంది తమకేదో చేయలేదని బాధపడరని.. తమకు గుర్తింపు, గౌరవం ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అప్పుడప్పుడు కొందరు అలిగి దూరంగా ఉంటారని... అలాంటి వారి దగ్గరకు మనమే వెళ్లాలన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబడ్డారని.. ఆయన రాష్ట్రం కోసం 24గంటల శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం ఆయన్ని మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చిన్న చిన్న వాటి విషయంలో మనం అలిగి దూరంగా పోతే మనమే నష్టపోతామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇంత బలంగా ఉన్న పార్టీ మరేది లేదన్నారు. ఇప్పటికే 60కి పైగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వైసీపీ నాయకులు ఇప్పటికీ మనపై విషప్రచారాన్ని ఆపలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టును ఆపేశారని గగ్గోలు పెడుతున్నారని.. ఆప్రాజెక్టు వలన జిల్లాకు వచ్చే ప్రయోజనం, నష్టం ఏంటో చెప్పాలన్నారు. హంద్రీనీవా ద్వారా రికార్డ్ స్థాయిలో 40టీఎంసీల నీరు తీసుకొచ్చామని..ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. అనంతపురం జిల్లా పేరును ప్రధాని నోటి వెంట పలికారని.. చంద్రబాబు కూడా సీమ భవిష్యత్ కోసం తపిస్తున్నారన్నారు. కేంద్ర సహకరిస్తే రాయలసీమ భవిష్యత్ ను చంద్రబాబు మారుస్తారన్నారు. ప్రజలు, కార్యకర్తల ఆశలు, ఆకాంక్షల కోసం అహర్నిశలు శ్రమించాలని ఆయన నూతన కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు.

గ్రూపులు వద్దు.. ఐక్యంగా ముందుకెళ్దాం: ఎమ్మెల్యేల పిలుపు

ప్రమాణ స్వీకారోత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ..ప్రమాణస్వీకారోత్సవానికి ఇంత మంది హాజరయ్యారంటే మన పార్టీ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఓవైపు రాష్ట్రం కోసం.. ఇంకో వైపు పార్టీ కోసం అనునిత్యం ఆలోచించే నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. కోటి సభ్యత్వాలు జరిగాయంటే అది నారా లోకేష్ ఘనతేనన్నారు. కేవలం వంద రూపాయలతో 5లక్షల బీమాతో పాటు ఒక కార్యకర్త కుటుంబానికి అండగా పార్టీ నిలబడుతోందన్నారు. పార్టీలో గ్రూపులు ఏమాత్రం మంచిదికాదన్నారు. దీని వలన మనం నష్టపోవడమే కాకుండా అవతలి వారికి అవకాశం ఇచ్చినట్టు ఉంటుందన్నారు. అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నూతన కమిటీ సభ్యులకు సూచించారు. 5కోట్ల ముందికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. దేశం మొత్తం మన వైపు చూసేలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. ఒక సామాన్యుడికి అవకాశాలు కల్పించాలంటే అది తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. ఒక బీసీ నాయకుడికి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారని.. నాగరాజు, శ్రీధర్ చౌదరిలు జోడెద్దులు లాగా పని చేయాలన్నారు. 7 నియోజకవర్గాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా.. జవాబుదారీతనంగా ఉండాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల మనమే గెలవాలన్నారు. అసలు మిగిలిన పార్టీల వారికి ఓటు అడిగే హక్కు కూడా లేదన్నారు. గ్రూపు రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించవద్దని.. దాని వలన నష్టం తప్ప ఎవరికీ లాభం ఉండదన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ నేను కోరేది ఒక్కటేనని అది పార్టీ కోసం కష్టపడ్డ వారికి న్యాయం చేయాలన్నారు. అధిష్టానానికి, కార్యకర్తలకు జిల్లా కమిటీ ఒక వంతెన లాంటిదన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడ్డారో, నష్టపోయారో వారిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అన్నారు. పార్టీ కోసం ఇక్కడ సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. వీరందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని.. 2029లో కూడా పార్టీ అధికారంలోకి వచ్చేలా పని చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కంబదూరులో అడుగడుగునా... అక్రమ నిర్మాణాలు

- రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం
- మండల అభివృద్ధికి 100 కోట్లు నిధులు వచ్చినా కనబడని మార్పు
- ఎమ్మెల్యేలు మారుతున్న కంబదూరు రూపురేఖలు మారని వైనం
- గతంలో తాలూకా సమితిగా వెలుగొందిన కంబదూరు అభివృద్ధిలో అంతంత మాత్రమే
- చెక్ పోస్ట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ చేసి డివైడర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్
- రోడ్డుపైనే పారుతున్న మురుగునీరు

కంబదూరు, జనవరి 25, ప్రభాతవార్త

ఒకప్పుడు తాలూకా సమితిగా వెలుగొందిన కంబదూరు నేడు ఆక్రమణల మాయలో చిక్కుకుపోయింది. మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుకి ఇరువైపులా అక్రమ నిర్మాణాలు రోజు రోజుకీ పుట్టగొడుగుల్ల వెలుస్తున్నాయి. ఈ ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, ప్రజలకు తీవ్ర అసౌకర్యాలు తలెత్తుతున్నాయి. మండల అభివృద్ధి కోసం గతంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ పథకం కింద సుమారు రూ.100 కోట్ల వరకు నిధులు మంజూరైనప్పటికీ, ఆ అభివృద్ధి కంబదూరులో కంటికి కనిపించడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. రహదారుల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, ప్రజా మౌలిక వసతులు అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రధాన రహదారుల వెంబడి రెండు వైపులా అక్రమ షెడ్లు, దుకాణాలు, నిర్మాణాలు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రుల సమీపంలోనూ ఆక్రమణలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని నెలల క్రితం అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు తూతూ మంత్రంగా కొలతలు వేసి గాలికి వదిలేసారు. చిన్నపాటి వర్షం పడితేనే రోడ్లపై నీరు నిలిచి రాకపోకలు స్తంభిస్తున్నాయి.ఒకప్పుడు తాలూకా సమితిగా పరిపాలనా కేంద్రంగా గుర్తింపు పొందిన కంబదూరు, అభివృద్ధిలో మాత్రం వెనుకబడిపోతుండటం బాధాకరమని ప్రజలు అంటున్నారు. అప్పట్లో విశాలమైన రహదారులు, క్రమబద్ధమైన పట్టణ రూపకల్పన ఉండేదని పెద్దలు గుర్తు చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగించి, రహదారుల విస్తరణ చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా డివైడర్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. డివైడర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. అక్రమాల తొలగింపులో అధికారులు రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి నిధులను ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే కంబదూరు అభివృద్ధి పేరుతో వచ్చిన నిధులు కేవలం లెక్కలకే పరిమితమవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు , ప్రజా ప్రతినిధులు కళ్ళు తెరిచి అక్రమ నిర్మాణాలను తొలగించి ,రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు వేడుకుంటున్నారు.రోడ్లు భవనాల శాఖ డీఈ ప్రసాద్‌కంబదూరులో రోడ్లు భవనాల శాఖ పరిధిలో నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణాలను గతంలో గుర్తించి వాటిని తొలగించాలని మండల తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాము. రెవెన్యూ అధికారులు సహకరిస్తే కంబదూరులో చెక్ పోస్ట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు సిద్ధంగా ఉన్నాం. కంబదూరు తహశీల్దార్ బాలకిషన్‌కంబదూరు మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు పూర్తి స్థాయిలో సర్వే సర్వే నిర్వహిస్తాం. ప్రభుత్వ స్థలాల్లో చట్ట విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే రెవెన్యూ శాఖ తరపున కఠిన చర్యలు తీసుకుంటాం.

రోడ్డుకి ఇరువైపులా వెలిసిన అక్రమ నిర్మాణాలు, ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై సర్వే చేపడుతున్న అధికారుల (ఫైల్ ఫోటో)

పాత పోస్ట్ ఆఫీస్ ఇరుకు రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తున్న పోలీసుల (ఫైల్ ఫోటో)

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

- అవగాహన కల్పిస్తూ 2కె రన్,మానవహారం

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డిఓ ఆనంద్ కుమార్

పెనుకొండ జనవరి 25 (ప్రభాతవార్త)

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటరు నమోదు,ఓటు విలువను తెలియ పరుస్తూ ప్రజలలో చైతన్యం కల్పిస్తూ ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా ఆదివారం పెనుకొండ పట్టణం సమీపంలోని జాతీయ రహదారి లోని శ్రీకృష్ణదేవరాయలు వై జంక్షన్ నుండి 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్డీవో ఆనంద్ కుమార్, డి.ఎస్.పి నర్సింగప్ప లు టు కిరణ్ కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వాతి,సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ , టిడిపి అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, ప్రతాప్ చౌదరి,కూటమి నాయకులు,విద్యార్థులు పాల్గొన్న 2కే రన్ వై జంక్షన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది.అక్కడ మనవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ షాషావలి, వీఆర్వోలు బషీర్, నాగరాజు,రమేష్,గంగన్న, తేజ్ దీప్ ,యశ్వోని, నాగప్రవల్లిక, రామాంజనేయులు,గ్రామ సర్వేర్లు,సచివాలయ సిబ్బంది బిజెపి నాయకులు రామకృష్ణ,టిడిపి నాయకులు విరామ ఉపాధ్యాయులు ప్రభంజన స్వామి, బి.కే చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం,సోము,తెలుగు మహిళలు మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ నారాయణ నాయక్,లక్ష్మీదేవి, సాయిరమేష్, విద్యార్థులు బిజెపి తెలుగుదేశం జనసేన కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఆర్.ఎం.సి. ప్లాంట్ ప్రారంభం

హాజరైన నాయకులు

హిందూపురం జనవరి 25 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన స్పెషల్ డెవలప్మెంట్ గ్రాంట్ రూ. 92.50 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల కోసం సంబంధిత కాంట్రాక్ట్ కే ఎల్ ఎస్ ఆర్ సంస్థ ప్రత్యేకంగా ఆర్ఎంసి మిక్సింగ్ మెటీరియల్ ప్లాంట్ ను ఏర్పాటు చేసింది. ఆదివారం ప్లాంట్ ప్రారంభం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే కార్యదర్శిలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకులు మంగేష్ మొదలగువారు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఈ నిధులను తీసుకొచ్చారని చెప్పారు. ఆటోనగర్ లో నిర్మించిన ఈ ప్లాంట్ లో సిమెంట్ మెటీరియల్ తయారుచేసి నేరుగా వర్కులు చేపట్టే ప్రదేశానికి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు.

300 మందిచే 108 సూర్య నమస్కారాలు

సూర్య నమస్కారాలు చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ జనవరి 25 ప్రభాతవార్త

కనిపించే ప్రత్యక్ష దైవం సూర్య భగవానుని రథసప్తమి పురస్కరించుకొని ఆదివారం హిందూపురంలోని దండురోడ్డులో ఉన్న 27 అడుగుల ఏకశిలా హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో 300 మంది సూర్య నమస్కారాలను చేశారు. పాండురంగ నగర్ లోని వివేకానంద యోగా ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 5 గంటల నుంచి 8 గంటల వరకు అద్భుత రీతిలో ఎంతో ఉత్సాహంగా 108 సూర్య నమస్కారాలను చేయడం విశేషం. ఆలయ కమిటీ ప్రతినిధులు ఇక్కడికి వచ్చిన వారికి సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

నాడ ప్రభు కెంపెగౌడ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

అమరాపురం జనవరి 25 ప్రభాతవార్త

అమరాపురం మండలానికి చెందిన కుంచిటిగ వక్కలిగ నాయకులు గుడిబండ మండలం శంకరగల్లు గ్రామంలో ఆదివారం జరిగిన నాడ ప్రభు కెంపెగౌడ జయంతి వేడుకలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా రాష్ట్ర కుంటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, అమరాపురం మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, వలస రామ్మూర్తి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కే ఎన్ పల్లి సురేష్, నాగోనపల్లి మంజునాథ, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి యువ నాయకుడు తమ్మడేపల్లి హనుమంతరాయ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాడ ప్రభు కెంపెగౌడ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

అన్నను చంపిన తమ్ముడు

- నీటి వివాదమే కారణం

మడకశిర టౌన్ జనవరి 25 ప్రభాతవార్త

మృతుడు రాధాకృష్ణ

మడకశిర మండల పరిధిలోని బుల్లసముద్రం పంచాయతీ బి.రాయపురం గ్రామంలో పంట పొలంలో వ్యవసాయ సాగు చేయడానికి నీటి విషయమై అన్నదమ్ములు ఘర్షణపడి తమ్ముడు అన్న రాధాకృష్ణను విచక్షణ రహితంగా నరికి చంపిన సంఘటనఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన్న వివరాలు ఇలా ఉన్నాయి . ఆదివారం మధ్యాహ్నం రాధాకృష్ణ 55 తన పొలంలో మోటర్ ఆన్ చేసి పొలానికి నీళ్లు పెడుతున్న సమయంలో ఈరేగౌడు పోలం వద్దకు వెళ్లి పక్క పొలం రైతులకు నీరెందుకు పెడుతున్నావని ఆడిగాడు ఇద్దరి మధ్య ఘర్షణ తీవ్రమై మాటా మాటా పెరిగి విచక్షణ కోల్పోయిన ఈరేగౌడు అన్న రాధాకృష్ణను కొడవలితో నరికి కాడు చెయ్యి తెగి కిందపడిన అనంతరం మెడభాగంలోను విచక్షణరహితంగా నరికాడు చనిపోయాడు అని తెలుసుకున్న తర్వాత గ్రామంలోని కెళ్ళి కుటుంబ సభ్యులును బెదిరించి రాధాకృష్ణ ను చంపేశానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు పొలం దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే రాధాకృష్ణ రక్తపు మడుగులో పడి ఉండడం చూసి గ్రామస్తుల నివేరు పోయారు ఇంత కిరాతనంగా చంపాల్సిన అవసరం ఏమి వచ్చిందని గ్రామస్తులు వి స్తు పోయారు నిందితుడు కు ఉన్న పొలం కూడా కౌలుకి ఇచ్చితిరుగుతున్నాడు.ఇంత దారుణంగా చంపాల్సిన అవసరం ఏమి వచ్చిందని గ్రామ ప్రజలు చర్చించుకున్నారు. మృతుడు రాధాకృష్ణకు భార్య సంజీవమ్మ కు ఒక కూతురు కొడుకున్నారు భార్య సంజీవమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి

దత్తపీఠం అభివృద్ధికి కృషిచేద్దాం

- రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద కృష్ణ

దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు దృశ్యం, ప్రసంగిస్తున్న రాష్ట్ర డైరెక్టర్

అమరాపురం జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శిథిలావస్థకు చేరుకున్న సనాతన ధర్మానికి నిలయమైన దత్తపీఠం అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్లి టీటీడీ ద్వారా అభివృద్ధి పరచ డానికి కృషి చేస్తామని రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద కృష్ణ తెలియ జేశారు. మండల సరిహద్దును ఉన్న వీరజ్ఞనపల్లి శ్రీ గురురంగప్ప స్వామి ఆశ్రమ ంలో 64వ ఆరాధన, శ్రీకృష్ణ చైతన్య స్వామి 32వ ఆరాధన, శ్రీ మహాదేవప్ప స్వామి 14వ ఆరాధన మహోత్సవ వేడుకలు ఘనంగా పీఠాధిపతులు కరుణాకర్ స్వామీ,నంజప్ప స్వామిలఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం భక్తసమూహం మధ్య నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద కృష్ణ పాల్గొని ప్రసంగిస్తూ 1968 లో సునాతన ధర్మం ఆధ్యాత్మిక చింతనకు నిలయంగా ఏర్పడిన దత్త పీఠం శ్రీ గురురంగప్ప స్వామి, శ్రీకృష్ణ చైతన్యఆశ్రమం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మానసిక ప్రశాంతత,దైవచింతన అందించడానికి కేంద్రబిందువుగా నెలకొన్నట్లు పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామిల సహకారంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి టీటీడీ ద్వారా దేవాలయ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅంధ్రతో పాటు కర్ణాటక ప్రాంతం నుండి వచ్చిన భక్తులు మరియు మాజీ కౌన్సిలర్ విమలాక్షి వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి ఆలదపల్లి నరసింహప్ప, బాలేపల్లి మంజునాథస్వామి,కనకనపల్లి మాజీవార్డ్ మెంబర్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

- ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అగళి, జనవరి 25 ప్రభాతవార్త

జాతీయ ఓటరు దినోత్సవాన్ని అగళి మండలంలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం నుంచి విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది, జడ్పిటిసి ఉమేష్ తదితరులు ఓటరు దినత్సవంపై అవగాన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుబ్బారావు, జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని అన్నారు. బుల్లెట్కంటే శక్తివంతమైనది ఓటు అని, దీనిని సద్వినియోగం చేసుకుని ప్రనజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఓటర్లపైనే ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి క్కరు ఓటరుగా పేరు నమోదు చేయించుకోవాలని, ఓటరు నమోదుకు ఆన్లైన్ ఎప్పుడు వెసులుబాటు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్టాండ్ ప్రాంతంలో మానవ హారంగా ఏర్పడి ఓటరు ఆవస్యకత గురించి, ఓటు శక్తి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు నరసింహమూర్తి, కెజిఎ గుప్తా కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ్, లెక్చరర్ షబానా, సీనియర్ సహాయకులు గుర్రన్న, దొడ్డేగౌడ, సచివాలయ సిబ్బంది, వార్డెన్సికిందర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వారానికి ఐదు రోజుల పని విధానం అమలు చేయాలి

చిలమత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని సిఐటియు నాయకులు రామచంద్ర, వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 27న నిర్వహించనున్న బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మండల పరిధిలోని కోడూరు మన్రో తోపులో ఆదివారం సిఐటియు నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో పనిభారం పెరుగుతున్నా ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలులో ఉన్న ఐదు రోజుల పని విధానాన్ని బ్యాంకు ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫిరంగి ప్రవీణ్కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

నంది విగ్రహం వద్ద మానహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

లేపాక్షి, జనవరి 25 ప్రభాతవార్త

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన లేపాక్షిలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షిలోని నవోదయ విద్యార్థులు, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎస్ఐ నరేంద్ర, నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, మండల స్థాయి అధికారుల నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా నంది విగ్రహం ప్రాంగణంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఓటు విలువను వివరించారు. ఓటుతో రాజ్యాధికారాన్ని సాధించవచ్చన్నారు. ఓటును అమ్ముకోకూడదని వివరించారు. మనకు సహాయకారిగా ఉండే వ్యక్తిని ఓటు ద్వారా ఎన్నుకోవాలని వివరించారు. అనంతరం ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి లేపాక్షి నంది బస్టాండులో మానవహారంగా ఏర్పడి ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ముందు ఓటు వేసే పద్ధతిని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కుమార్స్వామిరెడ్డి, బిఎల్ఓలు, నవోదయ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడంలో సంతృప్తి

ధర్మవరంటౌన్ ,జనవరి25 ప్రభాతవార్త

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న మాతాజీ, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు

పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి నిస్తుందని పరమిత పీఠాధిపతి వ్యవ స్థాపక అధ్యక్షురాలు శ్రీయోగి ముక్తేశ్వరీ మాతాజీ, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబులు పేర్కొన్నారు. స్థానిక సిద్దయ్యగుట్టలోని శ్రీశ్రీశ్రీవరమవిత వెంకటరమణాచార్య గురువు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం 14వ ఆరాధనోత్సవాల సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను శ్రీయోగిముక్తేశ్వరిమాతాజీ, మోక్షిముక్తేశ్వరి మాతాజీలతో పాటు ఆస్పత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు చేతులమీదుగా పంపిణీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యోగా చరణ ద్వారా మనసుకు ప్రశాంతత ఉండటంవల్ల ఎంలాంటిరోగాలు మనధరికి చేరవన్నారు. పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెందులో లేదన్నారు. మనిషికి తోటి మనిషి సాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి రామాంజనేయచారి, ఉపకార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి నాగభూషణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో

ఘనంగా రథసప్తమివేడుకలు

ధర్మవరంటౌన్, జనవరి 25 ప్రభాతవార్త

రథసప్తమి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి, కాలభైరవఖి స్వామి ఆలయాల్లో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి ధనుంజయ ఆచారీ ఆధ్వర్యంలో సూర్యభగవానుడికి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయం బయట, లోపల భక్తులు సూర్యుడు, రథంతో అందమైన ముగ్గులు వేశారు. ఆలయం ముందే పాలపొంగులు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాత్రలోకి బియ్యం, నెయ్యివేసి ఆదినారాయణుడిని స్మరించుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో కూడా రథసప్తమివేడుకలు నిర్వహించారు. ఇందులోభాగంగా స్వామివారిని సూర్యప్రభ, శేష,గరుడ, హనుమత్ కల్పవృక్ష, సర్వభూ పాల, చంద్రప్రభ వాహనాలపై పురవీధులగుండా ఊరేగించారు.

రక్తదాన శిబిరంకు అనూహ్య స్పందన

రక్తదాతలకు సర్టిపికెట్లు ప్రదానం చేస్తున్న మాజీ ఎంపీపీ సత్యనారాయణ

బత్తలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త

ఇమామ్ ఖాశీం గంధం ఉత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంకు అనూహ్య స్పందన లభించింది. హజరత్ ఏ హిమాం ఖాశీం ట్రస్ట్ చైర్మన్, నిర్వహకులు మక్తుం ఖాశింవలి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని చావిడి వద్ద ఆర్డీటి ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దాదాపు 80 మందికిపైగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లును ప్రదానం చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. శివాలయం వద్ద శివమాలదారులకు అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు కాశీంస్వామికి తీసుకువచ్చిన పూలహారాలను ఊరేగింపు నిర్వహించారు. డీజే సౌండ్తో కేరింతలతో తీసుకువెళ్లారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి కుమ్మర త్రిష(పోట్లమర్రి), రెండవ బహుమతి ప్రశాంతి(బత్తలపల్లి), మూడవ బహుమతి కృష్ణవేణి (బత్తలపల్లి)లు కైవసం చేసుకున్నారు. శనివారం రాత్రి సప్తమాంకములు నాటక ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జక్కంపూడి సత్యనారాయణ, జక్కంపూడి పురుషోత్తంచౌదరి, నలజాల తిరుపాలుతో పాటు మక్తుం కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్సీపీ నాయకునికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త

తీవ్రంగా గాయపడిన బల్లే సూర్యనారాయణ

అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని తంబాపురం క్రాస్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్సీపీ నాయకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివ రాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన బత్తలపల్లికి చెందిన బిల్లే సూర్యనారాయణ వ్యక్తిగత పని మీద ముదిగుబ్బ మండలం జొన్నలకొత్తపల్లికి వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. తంబాపురం క్రాస్ వద్దకు రాగానే కుక్కలు అడ్డురావడంతో వాటిని తప్పించే ప్రయ త్నంలో అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో పడిపోయాడు. ఈ సమయంలో అటుగా వెలు తున్న వారు 108 వాహనానికి సమాచారం ఇవ్వ డంతో వారు అక్కడికి చేరుకుని క్షతగాత్రునికి ఈఎంటి అమల. పైలట్ గంగాద్రి చికిత్సలు అందించి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్కుమార్, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ఈడిగ కాశప్ప, సంద్రా రామకృష్ణ, వెంకటరాముడు, దాసరి సూరీ, కొంక గాంధీ. గంగాద్రి. తలారి సురేష్ తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాధితున్ని పరామర్శించారు.

వైద్య శిబిరాలకు విశేష స్పందన

ధర్మవరంటౌన్, జనవరి25 ప్రభాతవార్త

మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు సోనియా

పట్టణంలోని స్పందన ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన గర్భకోశ వ్యాధి, జనరల్ మెడిసిన్ వైద్యశిబిరాలు నిర్వహించి నట్టు స్పందన ఆస్పత్రి వైద్యురాలు సోనియా తెలిపారు. ఈ వైద్య శిబి రాలకు విశేష స్పందన లబించింది. గర్భకోశ వ్యాధులతో బాదపడుతున్న వారికి డాక్టర్ సోనియా ఉచితంగా వైద్య చికిత్సలు, పరీక్షించి అనంతరం మందులను పంపిణీచేశారు. అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ కూడా చేశారు. అదేవిధంగా డాక్టర్ ఘంటసాల రాఘవేంద్ర జ్వరం, బీపీ, షుగర్, ఊపిరితిత్తుల సమస్యలు, లివర్, జీర్ణకోశవ్యాధులు, ఫిట్స్, మూర్ఛవ్యాధి, పక్షవాతం,గుండె జబ్బులు, కిడ్నీసమస్యలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ రెండు వైద్యశిబిరాలలో 132 మందికి ఉచితంగా పరీక్షించి మందులను పంపిణీచేశామని డాక్టర్ సోనియా తెలిపారు.

రత్నాకర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

పుట్టపర్తి టౌన్, జనవరి 25, ప్రభాతవార్త

క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఆర్జీ రత్నాకర్

జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్ ఆధ్వర్యంలో జిల్లా నోబెల్ టీచర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెం డరు మరియు డైరీ ని ఆయన చేతులు మీదుగా ఆదివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు సామ కోటి ఆదినారాయణ, ఉపాధ్యాయులు శంకర్, నరసింహులు,కరుణా సొసైటీ అధ్యక్షులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నీలం అశోక్కు జిల్లా అధ్యక్ష పగ్గాలు

-సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

గోరంట్ల, జనవరి 25 ప్రభాతవార్త

నీలం అశోక్ (ఫైల్ఫోటో)

పుట్టపర్తిలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపిసిపిఎస్ఈఏ సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులుగా గోరంట్ల మండలానికి చెందిన నీలం అశోక్, ప్రధాన కార్యదర్శిగా ధర్మవరంకు చెందిన హరిప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్గా కనగానపల్లి ప్రభాకర్, ఆర్థిక కార్యదర్శిగా పుట్టపర్తి రాంప్రసాద్, ఉపాధ్యక్షులుగా సుభాష్నాయక్, సుధాకర్, నరసింహులు, రాజేష్, స్టేట్ కౌన్సిలర్లుగా రామాంజనేయులుయాదవ్, రంగేష్కుమార్, మల్లికార్జున, లోకేశ్వరిలు ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ ఏర్పాటులో భాగ స్వామ్యమైన సిపిఎస్ ఉద్యోగులందరూ ఎంపిక కాబడిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏపీసిపిఎస్ఈఏ సంఘానికి సంబంధించిన అన్ని మండలాల బాధ్యులు క్రియాశీలంగా పనిచేసి సిపిఎస్ రద్దు పైన త్వరలో ప్రకటించబోయే నిరసన కార్యక్రమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్రెడ్డి, ఏపిసిపిఎస్ఈఏ వ్యవస్థాపకులు రామాంజనేయులుయాదవ్, ఉపాధ్యాయ ఉద్యోగులు బాలు, శేషాద్రి, విజయ్కుమార్, మొర్రాజీ, బాలకృష్ణ, నాగభూషణ, రీ నాగేంద్ర, సోమిరెడ్డి, రవీంద్ర, కిష్టప్ప, శ్రీరాములు, మల్లి, ఈ.నాగేంద్ర, హనుమంతు, మిథున్కుమార్, నరసింహులు, శివశంకర్, రామకృష్ణ, దివాకర్, ప్రవీణ్, సుధాకర్, స్టేట్ జాయింట్ సెక్రటరీ వెంకటేష్ పాల్గొన్నారు.

ఇంటి పట్టాలను పంపిణీ చేసిన రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ



ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్న లక్ష్మీనారాయణ

మడకశిర జనవరి 25 ప్రభాతవార్త

మండలంలోని మెళవాయి పంచాయతీ జక్కేపల్లి గ్రామం మరియు గుడ్డం పల్లి గ్రామాలలో రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీ నారా యణ ఆధ్యర్యంలో ఆదివారం ఇంటి పట్టాల ను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, డీలర్ నరసేగౌడ్, లక్ష్మీ నరసప్ప, భాస్కర్, రంగధామ, హనుమంత రాయుడు, నర సేగౌడ్, శివన్న, శివమల్లప్ప మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి బ్రహ్మ రథోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంఎల్సీ

ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ జనవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామంలో వెలసిన శ్రీ ఆ

యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి.ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ. విప్ర సాద్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివం తమై న ఆయుధం. ఓటు ద్వారానే దేశ భవిష్యత్ నిర్మితమవుతుందని ప్రతి పౌరు డు ఓటరుగా నమోదు కావాలి. రాజ్యాంగం కల్పించిన హక్కును వినియో గించుకోవాలి హితవు పలికారు. దేశాభివృద్ధిని మార్చేది ఓటే అన్నారు. కళాశాల ఏఓ ఎ.శ్రీ నాథ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం 18 ఏళ్లు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాన్ని అందించి జాతీయ ఓటరు దినోత్సవంపై ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు పిఓ జి.ఆనంద్ బాబు అధ్యాపకులు లావణ్య, దివ్య శ్రీ,అనిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన పామిడి విద్యార్థి

కె.రాఘవ

అనంతపురం న్యూటౌన్, జనవరి 25 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ విద్యార్థి కె.రాఘవ ఢిల్లీలో సోమవారం జరిగే గణతంత్ర దినోత్సవానికి ఎంపికయ్యారు. కర్నూల్ బెటాలియన్ నుంచి రాఘవ మాత్రమే ఎంపికయ్యారు. పామిడికి చెందిన రాఘవ ఆర్ట్స్ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ చదువుతున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మశ్రీ, ఎన్సిసి అధికారి రామాంజనేయులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న దాసరి వెంకటరమణ

వైసిపి మండల కన్వీనర్‌ను సన్మానిస్తున్న దాసరి వెంకటరమణ

శింగనమల, జనవరి 25 ప్రభాతవార్త

మండలపరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన గంపన్న భార్య పెద్దక్క అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు దాసరి వెంకటరమణ ఆదివారం వారి గ్రామానికి వెళ్లి వృద్ధ దంపతులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి రెడ్డి, సిద్దరాయుడు, వెంకటరాముడు, సినప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌కు సన్మానం : వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్‌గా ఎంపికైన ఆలమూరు పరందామరెడ్డిని నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ ఆదివారం మండల కేంద్రం లోని ఆత్మారామ దేవాలయంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్‌గా రామాంజినేయ ప్రసాద్

బిజెపి ఎస్సీ మోర్చరాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ రామాంజినేయ ప్రసాద్

అనంతపురం సిటీ, జనవరి 25 ప్రభాతవార్తత

బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర మీడియాఇన్‌చార్జ్‌గా రామాంజినేయ ప్రసాద్ నియమితు లయ్యారు. ఇటీవల నిర్వహించి నసమావేశంలో ఆయనను మీడి యా ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకులు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ మోర్చ మీడి యా ఇన్‌చార్జ్‌గా తనను నియమించిన రాష్ట్రనేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి ప్రభుత్వంలో ఎస్సీ వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

భక్తులతో పోటెత్తిన అశ్వత్థం

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 25 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థం మాఘమాసం మొదటి ఆదివారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థ నారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో పొంగలు ఏర్పాటు చేసి స్వామివారికి నైవేద్యంతో పాటు బియ్యం, బ్యాల్లు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుంటే సంతానం లేని వారికి సంతానం లభిస్తుందని, తమ కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు బారికేడ్లు, చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి డిపోవారు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు, తదితరవి భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఉత్తన్న కుటుంబసభ్యులను పరామర్శించిన వైసిపి నేతలు

ఉత్తన్న కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

తనకల్లు, జనవరి 25 ప్రభాతవార్త

తనకల్లు మండలం 12 వార్డు మెంబరు ఏ.ఉతన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి కదిరి సమన్వయకర్త బి.ఎస్ మక్బూల్, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు వారి నివాసానికి వెళ్లి ఉత్తన్న కుటుంబసభ్యులను పరామర్శించారు.

మాఘశుద్ధ సప్తమే రథసప్తమి - వైభవంగా రథసప్తమి

సూర్యభగవానుడిని దర్శించుకున్న విగ్రహదాత కుమారుడు రౌతుల నాగరాజు

పామిడి, జనవరి 25 ప్రభాతవార్త

హిందువులు మాఘశుద్ధ సప్తమి రోజున రథసప్తమిమి పండుగను జరుపుకుంటారని ఇతర మాసములలోని సప్తమి తిథులకన్న మాఘమాసమందలి సప్తమి బాగా విషిష్టమైనదని ఆర్చకులు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం రథసప్తమి(సూర్యభగవానుడు జయంతి)ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పామిడికి చెందిన రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రౌతుల వరదప్ప శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయానికి అందించిన సూర్యభగవానుడిని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు రాజా స్వామి అభిషేక అర్చనలు పూజలు చేపట్టారు. దేవాలయంలో సూర్యభగవానుడిని దర్శించుకున్న విగ్రహదాత రౌతుల వరదప్ప కుమారుడు రౌతుల నాగరాజు ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. మాఘశుద్ధ సప్తమిని రథసప్తమి అంటారని సూర్యుడు ఏకచక్ర రథము ఆరు ఆకులు ఏడు అశ్వా లతో కూడిన వాహనంపై పయ నిస్తాడని, చక్రం అంటే ఒక సంవత్సరం ఆరు ఆకులు అంటే ఆరు రుతువులు ఏడు అశ్వాలు అంటే ఏడు కిరణాలు అన్నారు. ప్రకృతిలో జీవాన్ని నింపి మహే శ్వరుడిలా మద్యాహ్నం తన కిరణాల ద్వార దైవిక వికారాలను రూపుమాపి సాయంకాలం బ్రహ్మస్వరూపంగా కిరణాలను మనోరంజకముగా ప్రసరింపజేస్తారని అర్చకులు వివరించారు.

సేవకు కేరాఫ్ అడ్రస్ లయన్స్‌క్లబ్
- డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు - ఉచిత వైద్యశిభిరానికి అనూహ్య స్పందన

వృద్ధురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ అభిజ్ఞ

.మొక్కలను పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.

పామిడి, జనవరి 25 ప్రభాతవార్త

సేవకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన లయన్స్‌క్లబ్ ద్వార ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం ఉచిత వైద్యశిభిరాలను నిర్వహిస్తూ నిరుపేదలకు వైద్యసేవ లను అందజేస్తున్నామని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ మానవ జీవిత గమ్యానికి కంటి చూపే మార్గాన్ని చూపిస్తుందన్నారు. పేదరిక నిర్మూ లనే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపా రు. బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ అభిజ్ఞ మాట్లాడుతూ కంటిచూపు బాగుండటం ద్వారనే ఎవరికి వారు వారి పనులను చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమే అని అందువల్ల ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ అభిజ్ఞ కంటిచూపు మందగించిన 120 మందిని పరీక్షించి అందులో 45 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలు చేయించుకోవ టానికి వచ్చిన వారితో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి అనూహ్య స్పందన లభించినట్లైంది. ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి హాజరైన వారందరికీ అన్నదానం చేశా రు. ఇదిలావుండగా పర్యావరణ పరి రక్షణ మనందరి బాధ్యత అంటూ ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి హాజరైన వారికి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మొక్కలను పంపిణీ చేశారు. ఈకార్ య్రక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ శాంతిప్రియ, పట్టణ ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, మానవహక్కులసంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, డైరెక్టర్లు ఆర్ఎంపి గంగశేఖర్, అల్లెపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దాం
- వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పరందామరెడ్డి

మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ పరందామరెడ్డి

నూతన కన్వీనర్ పరందామరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 25 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి బలోపేతమే లక్ష్యంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామకమిటీల నియామకాలలో అందరినీ సమన్వయం చేసుకుని ముందుకెళ్దామని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దామని వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ ఆలమూరు పరందామరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్‌పందామరెడ్డి, పరిశీలకులు శంకర్‌రెడ్డి సమక్షంలో నూతన శింగనమల గ్రామకమిటీ ఎంపిక చేశారు. ఈ నూతనకమిటీ లో అధ్యక్షులుగా బెస్త గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ముంటిమడుగు వెంకటప్ప, జెల్లి శ్రీనివాసులు, నాగభూషణం, నాగార్జున తదితరులను నియ మించారు. అనంతరం నూతన మండల కన్వీనర్‌గా ఎంపికైన ఆలమూరు పరందామరెడ్డిని వైఎస్ఆర్‌సిపి నాయకులు మత్స్య సంగం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ శాలువవాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎన్‌వి.నారాయణ, బండి శీన, నవీన్‌కుమార్, డాక్టర్ శివశం కర్‌రెడ్డి, అలీ, అంజిరెడ్డి, రమణ, నాగభూషణం, మసూద్, రాముడు, బోయ ముని, గోపాల్‌రెడ్డి, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, రాజ, నూర్ మహ్మద్, నాగవర్ధన్‌రెడ్డి, గోపియాదవ్, దాసరి వెంకటరమణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఓటరుగా గర్వపడండి..ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండి
- 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న తహశీల్దారు శేషారెడ్డి

ర్యాలీ చేస్తున్న ఎన్నికల అధికారులు విద్యార్థులు

శింగనమల, జనవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివిలో ఆదివారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్-నాఓటు భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో 16వ జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిం గనమల తహశీల్దారు శేషారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శేషారెడ్డి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, భారత ప్రజాస్వా మ్యానికి ఓటు చాలా విలువైనదన్నారు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటరుగా ప్రతి ఒక్కరు గర్వ పడండి, ఓటువేసేందుకు సిద్ధం గాఉండండని సూచించారు. అనంతరం జా తీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, ఇతర పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడిటి, నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్రడైరెక్టర్ ఎం. ఆది నారాయణ, విఆర్ఓ తాతయ్య, అట్టె ధను, కెజిబివి పిఇటి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కృషితోనే రాయలసీమకు కృష్ణాజలాలు.నాలుగు సార్లు సీఎంగా ఉండి హంద్రీనీవాకు బాబు చేసింది శూన్యం
జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యేలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.
వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శలు.

మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.

అనంతపురం సిటి, జనవరి 25 : ప్రభాతవార్త.

రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చలువ వల్ల మాత్రమేనని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు.వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేయడంతో సీమ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో హంద్రీనీవా ద్వారా 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామంటూ డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. . చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రచార ఆర్భాటం తప్పితే చిత్తశుద్ధితో ఏపనీ చేయరని విమర్శించారు.హంద్రీనీవాకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసి పునాదిరాయి మాత్రమే వేశారన్నారు.

ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మళ్లీ 1999లో 40 టీఎంసీలు కాదని 5 టీఎంసీలకే హంద్రీనీవాకు కుదించి ఆత్మకూరులో శంకుస్థాపన చేసినా పనులు మాత్రం చేపట్టలేదని విమర్శించారు.2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 5 టీఎంసీల జీవోను రద్దు చేసి 40 టీఎంసీలకు చేశారని అన్నారు. ఆ తర్వాత పనులు వేగవంతం అయ్యాయని, దాని ఫలితంగానే 2012 నుంచి రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయన్నారు.అదే విధంగా 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అనంతపురంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని 10 వేలకు పెంచాలని తాము కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత 6300 క్యూసెక్కుల సామర్థంతో పనులు చేయడానికి నిధులు మంజూరు చేయడంతో పాటు వైసీపీ హయాంలోనే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. అదేవిధంగా శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటిని తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కానీ, 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థరాజకీయాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని సీమ ప్రాజెక్ట్‌కు సమాధి కట్టారన్నారు. స్వయంగా తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని ఉటంకించారు. హంద్రీనీవా ద్వారా 14 ఏళ్ల నుంచి రాయలసీమకు నీళ్లు వస్తున్నాయని.. ఎన్నడూ లేని విధంగా ఈసారే 40 టీఎంసీలు తెచ్చినట్లు చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 1995 నుంచి 1999 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు తన పాలనలోనే గాలేరు నగరి, హంద్రీనీవా పూర్తి చేసి ఉంటే.. 2004లో ఏర్పడిన బ్రిజేష్ ట్రిబ్యునల్‌తో రాయలసీమ నీటి వాటా వచ్చేదని స్పష్టం చేశారు. చంద్రబాబు చేతగానితనంతోనే రాయలసీమ నీటివాటానే చేజార్చుకున్నా మన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా హంద్రీనీవా ద్వారానే 2016 -17లో 38 టీఎంసీలు.. 2018- 2019లో 39 టీఎంసీలు వచ్చాయ న్నారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలోనే 2019- 20లో 47.34 టీఎంసీలు.. 2020-21లో 45.65 టీఎంసీలు హంద్రీనీవా ఎత్తిపోతల ద్వారా తరలించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ, నేడు 12 పంపుల సామర్థంతో 3850 క్యూసెక్కులు చొప్పున 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామ నడం హాస్యాస్ప దమన్నారు. పైగా వంద రోజుల్లో హంద్రీనీవా తొలి, రెండో దశ పను లకు రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. నిజంగా 3850 క్యూసెక్కులు తరలించి ఉంటే 190 రోజుల్లో సుమారు 63 టీఎంసీలు తరలించి ఉండాలని, మరి ఎందుకు కేవలం 40 టీఎంసీలే వచ్చాయని ప్రశ్నించారు. అందరూ కలిసి సీమ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 798 అడుగుల్లోనే తెలంగాణ ప్రభుత్వం విద్యుదుత్పత్తి పేరుతో నీటిని తోడేస్తోందని.. 800 అడుగులకు చేరగానే సాగుకు విడుదల చేసుకుంటున్నా చంద్రబాబు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. 3850 క్యూసెక్కుల సామర్థంతో తొలి దశ కాలువ వెడల్పు చేశామని చెప్పి తీరా ఇప్పుడు 2500 క్యూసెక్కులు కూడా తీసుకురావడం లేదన్నారు. దీనికి ఇంజనీరింగ్ అధికారులు సమాధానం చెప్పాలని తెలిపారు. పేరుకు మాత్రమే హంద్రీనీవా వెడల్పు చేశారని, రూ.3 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. విశాఖలో రూ.99 పైసలకు భూములు అమ్ముకునేందుకు.. రాజధాని పేరుతో అమరావతి కోసం కోట్లు అప్పులు చేయడం మినహా రాయలసీమకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. ఓవైపు సీమ హక్కులకు సమాధి కడుతూ 40 టీఎంసీలు తరలించామంటూ క్రెడిట్ చోరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కూడా ల్యాండ్ టైట్లింగ్‌పై దుష్ప్రచారం చేసి ఇప్పుడు వైఎస్ జగన్ తెచ్చిన రీసర్వే పనులే చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి విషయంలోనూ చంద్రబాబుకు క్రెడిట్ చోరీ చేయడం అలవాటుగా మారిందన్నారు. రాయలసీమ హక్కుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

కాలభైరవస్వామి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అన్నప్రసాద వితరణ గావిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 25 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగాయి. పూజారి ధనుంజయ ఆచారి ఆధ్వ ర్యంలో ఆధ్వర్యంలో సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయం బయట, లోపల భక్తులు సూర్యుడు, రథంతో అందమైన ముగ్గులు వేశారు. ఆలయాన్ని పచ్చని తోరణాలతో అలంకరించారు. ఆలయం ముందే పాలపొంగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాత్రలోకి బియ్యం, నెయ్యి వేసి ఆదినారాయణుడిని స్మరించుకున్నారు. అనంతరం భైరవుని వద్ద సూర్యభగవానుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తు లు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని చేశారు. మాఘ శుద్ధ సప్తమిని రథసప్తమిగా జరుపుకుం టామని ఈ సంద ర్భంగా పూజారి ధనుంజయఆచారి తెలిపారు. ఇది సూర్యుని జన్మది నంగా పరిగణించబడుతుందని.. ఈ రోజున సూర్యరథం ఉత్తర దిక్కుకు మళ్లుతు ందని.. ఈ సమయంలో చేసే పూజలు విశేష ఫలాలను ఇస్తాయని భక్తుల విశ్వాసమన్నారు.

ఘనంగా రథసప్తమి పూజలు

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక హెచ్ఎల్‌సి కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో రథసప్తమి పూజ లు, వ్రతాలు ఘనంగా నిర్వ హించారు. ఆలయ అర్చ కులు పుబ్బరాజు విజయ్ కుమా ర్ ఆధ్వర్యంలో శ్రీ ఉషా ఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి వ్రతం, రథ సప్తమి యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. పూజ అనంతరం మహా మంగ ళారతి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూర్ సుందరం విజయకుమార్ నాగభూషణం ఆనంద్ కుమార్ ప్రవీణ్ నాగరతన్నా సువర్ణ మాధవి మహిళ మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

గార్లదిన్నెలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
మాఘమాసం మొదటి ఆదివారం ఘన ఆరంభం - భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం..

గార్లదిన్నె, జనవరి 25,ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఈ ఏడాది మాఘమాసం మొదటి ఆదివారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఈ

04ATP25_04ATP25.qxd 25-01-2026 PM 11:06 Page 1

అగ్నికి ఆహుతైన అరటితోట - రూ.20లక్షల ఆస్థి నష్టం

రామగిరి, జనవరి 25 ప్రభాతవార్త

మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన రైతు అనిల్‌కుమార్ అరటితోట పూర్తిగా కాలిపోయింది. ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు కొండలకు నిప్పులు పెట్టడంతో అది కాస్త తోటకు వ్యాపించి అంతా కాలిపోయింది. ఐదెకరాలకు పైగా ఉన్న అరట ్తోట, డ్రిప్, పైపులు కాలి పోయాయి. దాదాపు రూ.20 లక్షల కుపైగా ఆస్థి నష్టం వచ్చిందని రైతులు వాపోయారు. ఇంకా మొదటి పంట మాత్రమే తీసుకున్నామని, అది కూడా పూర్తిగా కాలేదని ఇంకా 30 శాతానికిపైగా పంట ఉందని దీంతో అగ్నికి ఆహుతైందని రైతు వాపోయాడు. మంటలు చేలరేగడంతో గమనించిన రైతులు ఆ రైతుకు సమా చారం అందించారు. మంటలను ఆర్పేందుకు ప్రయత్నంచేసి అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వారు వచ్చి మంటలు ఆర్పే సమయానికి 90 శాతం కాలిపోయిందన్నారు. దీనిపై అగ్ని మాపక అధికారులు రైతులకు సమాచార పత్రాన్ని అందించారు. ఇంకా రెండే ళ్లు పంట సాగు చేసుకునే అవకాశం ఉందని రైతు వాపోయాడు. పిలకలు చిగురించే అవకాశం లేదన్నారు. తిరిగి పం ట సాగు చేయాలంటే దాదాపు రూ.5 లక్షలకు పైగా చేతిలో ఉండాలని, ఇప్పుడు జరిగిన నష్టాన్ని ఎలా భరించాలో అర్థం కావడం లేదన్నారు. రైతుకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం సాయం అందేలా రూడా తోట రైతులు విజ్ఞప్తి చేశారు.

అగ్నికి ఆహుతైన అరటితోట

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అవివాహిత మహిళపై వ్యక్తి అత్యాచార యత్నం..!

- జననాంగపై విచక్షణారహితంగా కొరకడంతో భారీగా రక్తస్రావం - పరిస్థితి ఆందోళనకరం, జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు - బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

అవివాహిత మహిళపై ఒక వ్యక్తి అత్యాచార యత్నం చేయడంతోపాటు ఆమె జననాంగపై విచక్షణారహితంగా కొరకడంతో భారీగా రక్తస్రావం జరుగ్గా ఆమె పరిస్థితి ఆందోళనకరంగా మారడటంతో మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించిన ఘటన శనివారం రాత్రి ఉరవకొండ పట్టణంలో చోటు చేసుకుంది. మహిళ ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో ఇంట్లోకి ప్రవేశించిన సదరు వ్యక్తి ఆమెపై అత్యాచార యత్నంకు ప్రయత్నించి ఆమె జననాంగంపై గట్టిగా కొరకడంతో తీవ్ర గాయమై భారీగా రక్తస్రావం అయింది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న ఆమెను స్థానికులు గమనించి హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒక్కడ ప్రాథమిక చికిత్స అనంతపురం ఆమెకు మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

బాధితురాలి పిర్యాదు మేరకు అత్యాచార యత్నం చేసి గాయపర్చిన పట్టణానికి చెందిన పూజారి నరసింహులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యుపీఎస్ సీఐ బి.మహానంది తెలిపారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో కోలుకొంటోందని వివరించారు.

రథసప్తమి రోజు రథానికి ప్రత్యేక పూజలు

హిందూపురం జనవరి 25 ప్రభాతవార్త

ప్రసిద్ధి చెందిన స్థాని కశ్రీ పేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో రథసప్తమి నాడు ఆదివారం శ్రీ వారి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి షెడ్ లో నుండి బయటకు లాగి దేవాలయం సమీపంలోని సింగర్ చౌక్ వద్దకు భక్తులు తీసుకొచ్చారు. దేవాలయం పాలక మండలి అధ్యక్షులు నవీన్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో స్వామివారికి విశేష పూజ లు జరిగాయి. కార్యక్రమంలో కౌన్సి లర్ రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీకి రాము, ఈఓ నరసింహమూర్తి, రథోత్సవ సేవకులు వైటిపి శ్రీనివాస్, ఆలయ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్, పాలెం శ్రీనివాస్, టికే బాబు, దుర్గా నవీన్, నిమ్మకాయల రాము, సభ్యులు బాలసుబ్రమణ్యం, సంధ్యా, భారతి తదితరులు పాల్గొన్నారు.

రథాన్ని బయటకు లాగుతున్న చైర్మన్ తదితరులు

ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో పూజలు

కమణీయం లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

-పెన్నహోబిళంలో వైభవంగా కొనసాగిన 'రథసప్తమి' వేడుకలు -భక్తిశ్రద్ధలతో సూర్యప్రభ, గరుడ, హనుమంత, గోవాహనోత్సవాలు - కళ్యాణోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘ శుద్ధ రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఉదయం ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీస్వామివారు, ఉద్భవలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం, స్వామివారికి సహస్రనామార్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత నృసింహ స్వామివార్ల ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవ ఉభయదాతల సమక్షంలో సూర్యప్రభ, గరుడ, హనుమంత, గోవాహ నోత్సవాలను సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా తీర్చిదిద్దిన కళ్యాణ కట్టలో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని అంగర ంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం, వాహన సేవలతోపాటు శ్రీవా రిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలన నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేగటి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ గుర్రం సుధాకర్, నాయకులు మోపిడి గోవిందు, చాబాల ఎర్రిస్వామి, అర్చకులు దా వరకనాథాచార్యులు, బాలాజీ, గుండుస్వామి, శివస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

గరుడ వాహనోత్సవం దృశ్యం

బాలాజీ యలమంజులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- పలువురు న్యాయవాదుల విజ్ఞప్తి

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో చైతన్యవంతులు, సమర్థుడు అయినా బాలాజీ యలమంజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు అనంత న్యాయవాదులు కోరారు. స్థానిక కృష్ణ కళామందిరంలో ఆదివారం అనంతపురం న్యాయవాదుల ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాదులతో పాటు యువ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది(జీ.పి), రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న బాలాజీ యలమంజుల మాట్లాడుతూ... రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు నూతనంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేసే కర్నూలులో కూడా న్యాయవాదుల భవనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఇందులో జిల్లాల నుంచి హైకోర్టుకు వచ్చే న్యాయవాదులకు వసతి సౌకర్యం ఉండేలా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రపంచ స్థాయి గ్రంథాలయాన్ని అందులోనే ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగదు రహిత వైద్య బీమా కుటుంబ సభ్యులతో పాటు న్యాయవాది తల్లిదండ్రులకు కూడా వర్తించేలా కృషి చేస్తానన్నారు. మహిళా న్యాయవాదులకు ఉచిత బీమా పథకం తీసుకొచ్చేలా పాటుపడతానన్నారు. తాను అనంతపురంలోనే జన్మించి ఇక్కడే విద్యను అభ్యసించానని పేర్కొన్నారు. ఆర్స్ కళాశాలలో డిగ్రీ పూర్తిచేసుకుని, ఎస్ కే యు విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడు అయ్యానన్నారు.

తొలుత అనంతపురంలో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించి, అనంతరం రాష్ట్ర హైకోర్టులో వృత్తిని కొనసాగిస్తు న్నానని పేర్కొన్నారు. దీంతో న్యాయవాద వృత్తిలో జూనియర్ న్యాయ వాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను తాను స్వయంగా చూశానన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ వృత్తిని మధ్యలోనే మానేస్తున్న న్యాయవాదులు ఉన్నారన్నారు. యువ న్యాయవాదులకు ఉపకార వేతనాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం న్యాయవాదులు మరణిస్తే మరణానంతరం ప్రయో జనం ఇస్తున్నారు అన్నారు. ఇది మాత్రమే కాకుండా న్యాయవాది పదవి విరమణ తర్వాత కూడా వర్తించేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో న్యాయ వాదులపై బెదిరింపులు, దాడులు పెరిగాయి అన్నారు. ఈ నేపథ్యంలో అడ వ్కేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలకు గట్టిగా కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల సమస్యల సాధనలో భాగంగా తాను కూడా రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేస్తున్నానన్నారు. బార్ కౌన్సిల్ బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబర్ 15 తన పేరు ఎదుట మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది రాజేం ద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ తలారి ఆదినారాయణ, అనంతపురం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ధర్మ సింగ్ నాయక్, జిల్లా ప్రభుత్వ న్యాయవాది తిరుపతి నాయుడు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లేపాక్షి నాయుడు, బుడెన్ సాబ్, సీనియర్ న్యాయవాదులు కే ఎల్ వి ప్రసాద్, కరిబసప్ప, మురళి, శ్రీనివాస కుమార్, భాష (ఏజీపీ గుత్తి), బాలకృష్ణ, సుబ్బన్న, జే ఎల్ నరసింహులు, విజయ, హేమావతి, భాస్కర్ రాయుడు, శ్రీనివాస నాయుడు, పోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమావేశం దృశ్యం

భక్తజన సంద్రంగా ఆమిద్యాల సూర్యనారాయణస్వామి ఆలయం..!

- చోళరాజుల కాలం 13వ శతాబ్దంలో నిర్మించిన ఆలయానికి పెరిగిన రద్దీ - శాస్త్రోక్తంగా ఉష, ఛాయ సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణోత్సవం - సూర్యానారాయణుడితోపాటు చెన్నకేశవస్వామి, శివలింగానికి పంచామృతాభిషేకం

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోగల 13వ శతాబ్దం దాదాప 800 సంవత్సరాల క్రితం చోళరాజులచే నిర్మించబడిన సూర్యనారా యణస్వామి ఆలయం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తజన సంద్రంగా కని పించింది. ఉదయం సుప్రభాత సేవ మోదలు సూర్యనారాయణుడితోపాటు చెన్నకేశవ స్వామి, శివలింగానికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనా మాపూజ, ఆధిత్యహృదయ పారాయణం కొనసాగాయి. అనంతరం సర్వాంగ సుందర ంగా ముస్తా బు చేసిన కళ్యాణ వేదికపై ఉష, ఛాయ సమేత సూర్యనారాయణస్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మేళతాళాలు మంగ ళవాయిద్యాల నడుమ వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ కళ్యాణో త్సవాన్ని అంగరంగ వైభవం గా నిర్వహించగా ఆ అపరూప ఘట్టాన్ని తిలకరించి భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండే కాకుం డా జిలా ్లలోని వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య, అర్చకులు చంద్రమౌళిస్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

:ప్రత్యేకాలంకరణలో సూర్యనారాయణస్వామి మూలవిరాట్

ఆలయంలోని చెన్నకేశవ స్వామి మూలవిరాట్

రామలింగేశ్వరస్వామి మూలవిరాట్

ఉషా, ఛాయ సమేత సూర్యనారాయణస్వామి ఉత్సవమూర్తులు

భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం

రంజీ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు అద్భుత విజయం - ఆంధ్రను గెలిపించిన షేక్ రషీద్

అనంతపురం సిటీ, జనవరి 25 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానంవేదికగా జరుగుతున్న బిసిసిఐ రంజీ మ్యాచ్‌లో ఆంధ్రజట్టు అద్భుత విజయం సాధించింది. గత నాలుగు రోజులుగా ఆంధ్ర- విదర్భా మధ్య జరుగుతున్న రంజీ మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో ఆంధ్ర జట్టు విజయంసాధించింది. 4వ రోజు 259 పరుగులలక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్ర జట్టు షేక్ రషీద్ 144 బంతుల్లో 132 పరుగులు సాధించి అద్భుతంగా రాణ ించారు. అదే విధంగా కెప్టెన్ రికిబాయ్ 92 బంతుల్లో 64 పరుగులుసాధించి నాట్‌ఔట్‌గా నిలిచారు. కెఎస్.భరత్ 43 పరుగులను సాధిం చారు. బౌలర్లు బూటే 2 వికెట్లు సాధించారు. ఈ టోర్నీ విజయంతో బిసిసిఐ రంజీ ట్రోఫీ పూల్ ఎలో ఆంధ్ర జట్టు మొదటి స్థానాన్ని సాధించింది. ముగింపు కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ హాజరై క్రీడాకారులను అభినందించారు. గత రెండు సీజన్లలో విదర్భా అద్భుతంగా రాణిస్తోందని, విదర్భా ప్లేయర్లు మొ ్రండే, నల్కండే రాథోడ్‌లు ఈ సీజన్‌లో బాగా రాణించారని కొనియా డారు. అదే విధంగా ఆంధ్రప్లేయర్ షేక్ రషీద్, తాను గుంటూరులో పని చేస్తున్న ప్పుడు పేరే చెర్లలో ప్రాక్టీస్ చేసేవాడినని గుర్తు చేసుకున్నారు. అనంతరం టోర్నీలో అద్భుతంగా రాణించిన క్రీడాకారులకు ఎస్పీ సతీష్‌కుమార్ చేతులు మీదుగా మెడల్స్‌ను అందించారు. టోర్నీలో ప్రముఖ క్రీడాకారులు పాల్గొనడంతో పెద్ద ఎత్తున యువకులు తరలివచ్చి వారితో సెల్ఫీలు తీసు కునేందుకు ఆసక్తిని కనబర్చారు. కార్యక్రమంలో భారత సెలెక్టర్లు ప్రజ్ఞాన్ ఓజా, ఏసిఏ సెలక్షన్‌కమిటీ చైర్మన్ ఆర్‌విసిహెచ్ ప్రసాద్, ఏసిఏ సెలక్షన్ కమిటీ సభ్యులు ఎలేజర్, ఏసిఎ జిఎం శివకుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, ఏడిసిఎ కార్యదర్శి సయుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంచురీ సాధించిన రషీద్‌ను అభినందిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్

టోర్నీలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు

15వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు

ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీ.సి.వరుణ్ - క్షేత్రస్థాయిలో జనసేనను మరింత బలోపేతం చేయాలని పిలుపు

అనంతపురం వైద్యం జనవరి 25 ప్రభాతవార్త

అనంతపురము 15వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయాన్ని యువ నాయకులు తేజస్ రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్ హాజరయ్యారు. ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, తేజస్ రాయల్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో జనసేనను మరింత బలోపేతం చేయాలని, మీకు అన్నివేళలా తాను అందుబాటులో ఉండే సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకె ళ్లాలని పిలుపునిచ్చారు. జై జనసేన.. జై జై పవన్ కళ్యాణ్.. టి.సి. వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి.. నినాదాలతో మార్మోగిన ప్రాంగణం మార్మోగింది. టీ.సీ. వరుణ్ నాయకత్వంలో జనసేన పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా... తేజస్ రాయల్ అన్నారు. జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవ న్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాప ధనుంజయ్, కిరణ్ కుమార్, సిద్దు, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి లు మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, రాజేష్‌ఖన్నా, సంపత్, వల్లంశెట్టి వెంకట రమణ, అంజి, ఆకుల అశోక్, నెట్టికంటి హరీష్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మధు, చిన్న, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, సు జాత, సుందరి, మంజుల, శరణ్య మరియు డివిజన్ ఇంచార్జ్‌లు సుంకర ప్ర సాద్, తలారి శీన, కాయగూరల లక్ష్మీపతి, హిద్దు, సాయికుమార్, క్రాం తి, పూల విజయ్, నాగరాజు, ఉదయ్, నౌషాద్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తన్న జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 25 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా నా ఓటు భారత ప్రజాస్వామ్య హృదయంలో పొరుడు అనే నినాదంతో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము కార్యక్రమం ఆదివారం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మల్లికార్జున, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 సందర్భంగా ఆహుతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాస్పెక్టివ్ ఓటర్ల ప్రతిజ్ఞతో ప్రారంభించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్, న్యూఢిల్లీ వారి డాక్యుమెంటరీ వీడియోను అందరూ తిలకించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవము నిర్వహించడం జరుగుతోందన్నారు. భారత ఎన్నికల సంఘం నేటి దినాన ప్రారంభమైందని, దానిని పురస్కరించుకుని మనం ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిం చుకుంటున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఓటు చాలా విలువైనదన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, మన దేశంలో 96 కోట్లకుపైగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, ఇంకనూ చాలా మంది ఓటరుగా నమోదు కావాల్సి ఉందని, 35 కోట్లు జనాభా ఉన్న యుఎస్ఏలో మన దేశం తర్వాత అత్యధికంగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారన్నారు. 1950 నుంచి ఎన్నో సవాళ్లు ఎదురైనా భారత ఎన్నికల కమీషన్ భారత దేశంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగిందని, ఎంతో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహిస్తోందన్నా రు. ఓటు హక్కుపై ఓటింగ్ అనేది దేశ అభివృద్ధికి ముఖ్యమన్నారు. ఎన్నికల కమీషన్ గురించి మనమందరం గర్వపడా లని, ఎన్నికల నిర్వహణకు ముందు, తర్వాత అనేక రకాల ప్రక్రియలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండని సూచించారు.అంతకుముందు అందరి చేత ఓటర్ల దినోత్సవము ప్రతిజ్ఞను డిఆర్ఓ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు సన్మానించారు. తదనం తరం మొదటిసారి ఓటు హక్కు వచ్చిన ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. ఆ తరువాత జాతీయ ఓటర్ల దినోత్సవము సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఎన్నికల విధులు నిర్వహి స్తున్న డిటీలు, సీనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనక రాజ్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, కలెక్టరేట్ సెక్షన్‌ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఆర్ట్స్ కళాశాల సహ ప్రిన్సిపాల్ సహదే వుడు, తహసీల్దార్లు మోహన్ కుమార్, విజయకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బృంద, ఎన్నికల ఆపరేటర్ లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ కార్డ్ నమోనా విడుదల చేసిన ఇన్చార్జ్ కలెక్టర్

గణతంత్ర దినోత్సవ పరేడ్, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 25 ప్రభాతవార్త

అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకుని సోమవారం నిర్వహించే సాయుధ బలగాల పరేడ్ ను మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సాయుధ దళాల నుండి వందనాన్ని స్వీకరించారు. అనంతరం పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్ల వారీగా పరేడ్‌ను సమగ్రంగా పరిశీలించారు. వి.వి.ఐ.పి తరహాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పరేడ్‌లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, ఎన్.సి.సి క్యాడెట్లు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాల కవాతును పరిశీలించి, క్రమశిక్షణతో సమన్వయంగా నిర్వహించాల్సిన విధానాలపై అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. రిపబ్లిక్ డే ఉత్సవాలకు విచ్చేసే వివిఐపీ, వీఐపీ అతిథులకు కూర్చునే సిట్టింగ్ ఏర్పాట్లు, భద్రత, సౌకర్యాలపై ఆరా తీసి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిపబ్లిక్ డే ఉత్సవాన్ని రాష్ట్రంలోనే గుర్తుండిపోయే విధంగా నిర్వహించాలని అధికారులకు తగిన సూచనలు, సలహాలు మరియు ఆదేశాలు ఇచ్చారు.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం విద్యార్థినీ విద్యార్థులకు తగిన ఏర్పాట్లు ముందుగానే ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ ఫుల్ డ్రస్ రిహార్సల్స్‌లో పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, ఎన్.సి.సి క్యాడెట్లు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలబా లికలు తదితర బృందాలు కవాతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీసు జాగిలాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, పలువురు ఆర్ఐలు, ఆర్ఎస్ ఐలు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ పరేడ్ బందోబస్త